REG.No.M.2185 REG-No.N45

The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for H. E. H. The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కను

GOLAKONDA PATRIKA. HYDERABAD Dn

సంపుటము ౫ } ప్రమోదూతనామ సంవత్సర కార్తిక శు॥ ౧౦ శనివారము 1—11—30 { సంచిక ౪౭

ఏజెంట్లు కావలయును

మా పత్రికకు చందాదారులను కూర్చుటకు దిగువ స్థలములలో ఏజెంట్లు కావలయును.—

౧. సికిందరాబాదు, ౨. జనగామ, ౩. వరంగల్లు, ౪. మహబూబాబాదు ౫. ఖమ్మం, ౬. వికారాబాదు, ౭ మహబూబునగరు ౮ నిజామాబాదు ౯. బెజవాడ, ౧౦ కరీంనగరము, ౧౧ నాందేడు, ౧౨. గుల్బర్గా, ౧౩. సూర్యాపేట, ౧౪. మిర్యాలగూడెము, ౧౫. దేవరకొండ, ౧౬ ఆసిఫాబాదు

వివరములకై దిగువవారికి వ్రాయుడు.

మేనేజరు
గోలకొండ పత్రిక
తూప్రుబజారు హైదరాబాద్ దక్కన్.

గ్రామసమాచారములు

భువనగిరి

(స్వకీయవిలేఖరి)

గ్రంథాలయము

విజ్ఞానాంధ్ర భాషా నిలయములో దీపావళీ పండుగనాడు లక్ష్మీపూజ అత్యంత జయప్రదముగా జరుపబడినది. మ॥ రా॥ టి. మృత్యుంజయరావు గారు బి. ఏ. ఎల్. ఎల్. బి. అధ్యక్షులును మ॥ రా॥ హజారి వెంకటరావుగారు కార్యదర్శులును యెక్కువ శ్రద్ధతో పాల్గొనిరి. మ॥ రా॥ యెడ్ల వేంకటాద్రి గారు ప్రేమ పూర్వకముగా గ్రంథాలయమునకు గొప్ప గొప్పవారి పటములను దానపూర్వకముగా నొసగిరి. రాత్రికి హరికథా కాలక్షేపము జరిగెను.

నీటి యిబ్బంది

వారముదినములలో రెండుసార్లు వర్షము గురిసినదిగాని చెరువులలోనికినీరు రాలేదు. ఈవాన కాలములోనే కొన్ని భావులలో నీరు దొరకుటకు కష్టమగుచున్నది. యెండకాలము వచ్చువరకు నీరు దొరకక పురజను లు గ్రామాంతర వాసులగు గతి పట్టునో యేమో యని భయపడుచున్నారు నీటి వసతులు గలిగించుటకై నిరుడు మహాజనసభ జరిపి సర్కారువారికి విజ్ఞాపనపత్రముల నంపుకొనిరి. కాని నేటివరకు యేమాత్రమైనను ఫలించలేదు. పురజనులు వూరు విడచి కష్టముల పాలైనప్పుడు అధికారులకు దయగలుగునేమో

మెదకు

(ఒక విలేఖరి)

నవాబు బసాలత్ జా ఆగమనము

నవాబు బసాలత్ జా బహద్దరు మంగళవారము నాడిచటికి విచ్చేసిరి వీరు మొదట మిషన్ ను దర్శించిరి వీరి ఆగమన సందర్భమున మిషనరీబిల్డింగులన్నియు అలంకరింపబడెను అనేకమంది నవాబుగారిని దర్శించుటకు గుమిగూడిరి. శ్రీరెవరెండు పాస్నెట్ గారు నవాబు సా॥ కు ఆహ్వానమొసగిరి మతబోధకు లగరి ఉన్నతాధికారులుగూడ వచ్చియుండిరి తదనంతరము నవాబుసా॥ మోటారునుండి దిగగానే పూలహారము వేసిరి వీరు అనంతరము సుందరమయిన చర్చిని, మిషన్ ఆసుపత్రిని, దర్శించిరి, గ్రుడ్డివారు చదువు నేర్చుకొనుచున్నారని తెలిసికొని తమ సంతసము వెలిబుచ్చిరి గణపురము పనులు చూచివచ్చి స్థానిక ప్రభుత్వ కార్యాలయములు వీక్షించిరి వీరు ౧౨-౩౦ గంటలకు ఇన్స్పెక్షన్ బంగ్లాయందు భోజనముచేసిరి ౨-౩౦ గంటలకు హైద్రాబాదు బయలుదేరిరి.

గుమ్మిడాల

(ఒక విలేఖరి)

మెదకు బాలభటుల గ్రామసేవ

అక్టోబరు ౨౧ నుండి ౨౭ వరకు మెదకు బాలభటులు దాదాపు ౬౦ గురు వారి అధికారులైన రెవరెండు విటకర్ గారితో గుమ్మిడాల లో మకాము చేసిరి వారు ఆయా చోట్ల జరిగించిన పరోపకార సేవ చెప్పుకొనదగియున్నది వీరితోకూడ విటకరమ్మగారు తమ చిన్నపిల్లలతోను, రె॥ డేవిస్ గారు తమసతీమణితోను, రె॥ బాస్నెట్, రె॥ అనంతరావుజియ్యా, రె॥ జాన్ జియ్యాగారలునువచ్చి సేవయందు పాల్గొనిరి.

వైద్యమిత్రి

డాక్టరు ఏ. ఆర్థర్ గారు (హర్బలిస్టు)

(౪౮ సంచిక తరువాయి)

11. తేలుకుట్టుకు.

(a) కానుగుగింజలు, గెత్తి పలుకులు, మిర్యాలు, నిమ్మపండ్లరసముతో నూరి కణికలుచేసి, నీళ్లతోసాది తేలుకుట్టినచోట ఎక్కించిన యుడల చల్లబడును.

(b) కొందరు ఇసికాకుపొడి క్లోరోఫారము లో నాని అంటింతురు. మరికొందరు అపుడినము ఒక్కచోట విసర్జించు మూత్రమునుబట్టి నీళ్లతో కల్పి అంటింతురు.

(c) తేనెమైనమును బిళ్లలుచేసి ఆబిళ్లలను జిల్లేడుపాలలో అద్ది, ఎండలో ఆరబెట్టుచూ ఇట్లు 14 తడవులు ఆపాలుపోసి ఆరించిన చల్లారి శమించును. మరికొందరు బతికిన తేళ్లను ఘాటుసారాయములో వేసి, భద్రపరచి తేలుకుట్టినచోట ఆ స్పిరిటును అంటింతురు

(d) పల్లెలలోయున్న వైద్యులు నవాసార ము, కారము సున్నమునుకల్పి పలుమారు వాసన జూపించి పటికిపొడి కొంచెము కండ్లలో వేయుదురు. మరికొందరు 1 ఔన్సు వేసిలీన్ (Vaseline) కు పావుతులము పుదీనాపువ్వు (Crystal menth pipp) చేర్చి రుద్దియుంచి దానిని, సరమి, కాపడ మిత్తురు.

12. చెవుడుకు.

పల్లేరువేళ్లు, ఉశిరికెపచ్చ, మిర్యాలు, పిప్పళ్లు, నూనెలోవండి, చెవిలో రెండుసిచుక్కలు పోయుచూరాగా చెవిలో చీము, పోటు చల్లారి చెవుడు కుదురును.

13. ప్రమేహపుగడ్డలకు

ఎండ్రికాయలనుదెచ్చి, విడతలో వేసి అందులో ఉప్పుజోసి, చీరజేసికుక్కుట పుటమిడిన భస్మమగును. ఉదయం 3 మాసాలు, సాయంతనము తిమాసాలుచొప్పున సేవిస్తే ప్రమేహపుగడ్డలు కుదురును.

14. కనుపులోనివుండ్లకు.

గీ॥ గారచెక్క నిమ్మకాయంతగానూరి
నేతికసాలుతోడ మెసగిరేని।
కనుపులోని వుండ్లు కనువేగమారును।
మనుజ వరులకెల్ల మంచి నిదియె॥

15. ప్రమేహపురాళ్లు పడేటందుకు.

కొమ్మదుసిండివేళ్లి రసముతోను, వారిజపుకొనలునూరి వుశిరికాయ పరిమాణముచొప్పున నాలుగైదు దినములు ఉదయసాయంత్రములుపుచ్చుకొంటూరాగా రాళ్లుకరిగి గనగసాలువలెమూము ద్వారావెడలును. పథ్యము.-పెరుగు అన్నము కొంతకాలము చక్రాంతంకూరు వాడుటయుత్తమము.

16. ముక్కులోపుట్టిన గండమూలకు.

కుప్పిఆకురసము ముక్కులో పోస్తూరాగా ముక్కులోపుట్టిన ఎట్టి గండమూలమైనను పోవును

17 కరవ్యాణితెలలో పుట్టి, ముఖమంతా చెదిరిన శిబిపులకు.

1. పచ్చిపెసలుపైపొట్టు పెంకుమీద, మాడవేసి, దానినిసూరి వీనప సూనెకల్పి పూస్తూరాగా పోవును

2. అట్టె పసుపునుకాల్చి, మశిచేసి నూనె కల్పి పూస్తూరా ఎలయును

3. సత్యనాశిగింజలనుమాడ్చి మశిచేసి, అందు వెన్నకల్పి పూస్తూరానలయును.

18. కాకిసాయ్మలకు.

గీ॥ కన్నెకుమారియు, గల్జరిమూలంబు
గురిజగింజలు వుల్లి గూర్చినూరి
ముక్కులోనబొయ్య మొగికాకిచమ్మలు।
కలమె తెవులు మూల జనములకును॥

చ॥ మిరియము లేదునున్, నెమలిమేలగుచేందును। భావనంబుగా। యిరువదికొక్క మారిడీయు। యెండినకాకర పర్ణసార మున్। మరిచమునూరి వళ్యముగమానక జేశియు వానిరక్తమున్ స్థిరముగ కాయగాకములు చెమ్మలుమానును మర్త్యకోటికిన్॥

19 భూనింబలేక నేలవేము'—

జ్వరహారి రక్తమును శుద్ధజేయును, వేప, క్రిమిహారణము. దీని పంచాంగములు పలువిధముల బనికివచ్చును.

నేలవేప —దీనిచెక్క గ్రహణిరోగమును బోగొట్టును. తురకవేప.—దీని లేతడియాకు తెలగచెక్క మిరియములతో గలసి ఋతుశూలలను దునుమాడును. కరివేప'—దీనియాకు పచ్చళ్లలోను కూరలలోను వాడుదురు. వీనిలుకషాయములకు బనికివచ్చును. జిహ్వాదోషములను బోగొట్టును.

20. కుప్పియాకు మార్జాలమునకు మిత్రము. అదు (గజభక్షా) ఏనుగనకుమిత్రము. వెలిగారము స్వర్ణమునకు మిత్రము. పంచభూతిములు మానవుని ప్రాణమిత్రములైయున్నవి.

గ్రామ పారిశుద్ధ్యముగూర్చియు, గ్రామ ముఖ్యులకుగలుగు వష్టములగూర్చియు, రోగములు తన్నివారణోపాయములు మొదలగు అంశములనుగూర్చియు పటములద్వారా వివరించేసిన ఉపన్యాసములు, సంభాషణలు ప్రశ్న సమాధానములు

వారచ్చట మున్నంతకాలము ప్రతిదిన సాధనము గా ఉండిరి ౧౫-౨౦ వరకు గ్రామమునకుదూర్పు వర్షపునీరు ధారాళముగా పారునట్లు చిన్నచిన్న కాలువలు త్రవ్వి గ్రామమునకెంతయో మేలుచేసిరి.

విటకరమ్మ, డేవిసమ్మగారలు రోగులను, విసుకుజెందక పరామర్శించిరి సర్జనపటేలు, తెలుసకలమునకు జెందిన ఫంకరనేని అనంతరావుగారు స్కౌట్లు వారి విషులను గూర్చి బహుమంచి ఉపన్యాసములనొసగిరి

భారతదేశము పైపాశ్చాత్యుల యభిమానము

అమెరికాలోనున్న ఆకాశ భవనములన్నియు తాజుమహాలునకు సరి వచ్చునా?

భారత దేశమునందున్న సైనిక నికాయము దేశసంరక్షణమునకా? లేక మత ప్రచారకుల యొక్కయు, వర్తకులయొక్కయు సంరక్షణము కొరకా.

శాంతి సమరము విజయవంతమైనచో ఖండాంతర దేశములకు భారతదేశము నాయకమణికాదా!

(ఇంగ్లండు పత్రికయుపన్యాసము.)

భారతదేశమునందు ఖండాంతరవాసుల కందఱి కనేకవిధముల యభిమానముగలదు. అందు పాశ్చాత్యుల కీదేశమునందుగల అభిమానము మరింతయధికము. పాశ్చాత్యులలో పెక్కుమంది భారతీయులు భవిష్యత్తునుగూర్చి చెప్పుటలోను, జ్యోతిషమునందును, మంత్ర తంత్రములయందును నిపుణులని తలంతురు. కొందఱు భారతదేశములో కోతులును పొడుగైన దంతములు కలిగిన యేనుగులును గలవని భావింతురు. మఱికొందఱు ప్రకృతి రామణీయకమును గూర్చి యభివర్ణింతురు. భారతదేశమునందుగలగొప్ప హిమాలయగిరిపర్వతశ్రేణులు వానిలో నత్యున్నతమగు ఎవరెస్టు శిఖరమును గాంచి, ఇవి ప్రపంచముయొక్క సైకప్పులని యాశ్చర్యచకితు లగుదురు. భూగోళ శాస్త్రజ్ఞులకు భారత దేశమునందుగల సాగసైన సూర్యరశ్మి, ఆశ్చర్యమగు ప్రకృతి సౌందర్యము ముదావహముగానుండును.

పూర్వము భారతదేశము ప్రపంచమునందన్ని దేశములకంటెను భాగ్యవంత దేశముగా నుండెడిది. శిల్పనైపుణ్యమునం దీదేశముతో పాటి దే దేశములేదు. అమెరికాలో ఆకాశమునంటెడి దివ్యభవనములున్నను అవియన్నియు భారత దేశములోని తాజ్‌మహాలుయొక్క యౌన్నత్యమునకును, వివిధాలంకార శోభితమగు సౌందర్యమునకును సాటిరావు. భారతదేశముయొక్క శిల్ప కళానైపుణ్యమునకే తాజ్‌మహాలు మకుటముగానున్నది.

ఈ దేశమునందు ప్రత్యేకాభిమానము గలవారు వర్తకులు మతప్రచారకులును, సైనికులును. దేశము పచ్చని పైరుపంటలతో విలసిల్లునట్టి వ్యవసాయ ప్రదేశమైయున్నది. భారతీయులు తమ మాతృభూమిలోనే వసించుచు తమ దేశములోనే పండిన యాహారపదార్థములను భుజించుచు యితర దేశములపై నాధారపడక సంతుష్టజీవనులై యుండిరి. అప్పు డీదేశము సిరిసంపదలతో తులదూగుచుండెడిది. ఈవిధమున భాగ్యలక్ష్మితో తులదూగుచుండెడి భారతదేశమునందు విదేశవర్తకులువచ్చి యిచ్చటనుండి ధనరాసుల నపారముగ దమ దేశమునకు గొనిపోవుచు నీదేశమునకు ఆర్థిక దురవస్థను చేకూర్చుచున్నారు. ఇట్టియెడ భారతీయులు దేశక్షేమమునకై స్వార్థత్యాగముతో కృషిసలుపుట వారి విద్యుక్తధర్మము.

ఇక మతప్రచారకులన్ననో, వీరు విదేశములనుండి భారతదేశమునకువచ్చి భారతదేశవాసులగు 30 కోట్లమందిని మతవిదూరులుగ భావించి తమ ప్రచారమును సాగించిరి. వీరివలన నీ దేశములో పెక్కు విద్యాసంస్థలు వైద్యశాలలు స్థాపింపబడి నిమ్నజాత్యుద్ధరణము కొంతవరకు జరిగినది. కాని తమ యూహాపోహలనుబట్టియే తమ ప్రబోధమును గావించుచున్నారు. కాని, సర్వ మానవ సౌభ్రాతృత్వమును బెంపొందించు నాత్మోన్నతిని గలిగించుటలేదు. ఈ సందర్భమున ప్రాచ్య పాశ్చాత్య సుహృద్భావ సమన్వయమునకు సి. ఎఫ్. ఆన్డ్రూసుగారు కొంతవరకుకృషి సలిపిరని చెప్పనొప్పును.

ఇక సైనిక విషయములలో భారతదేశము పూర్వమునుండియు మొగలులక్రిందను ఇప్పుడు ఇంగ్లీషువారిక్రిందను నుండియున్నది. దేశ సంరక్షణకును ప్రాణరక్షణకును సైన్యమీదేశమునందుంచబడినదని చెప్పబడుచున్నది. కాని నిజముగా బ్రిటిషుసైన్యము పైనదెలుపబడిన మతప్రచారకుల యొక్కయు వర్తకులయొక్కయు సంరక్షణకై యుంచబడియున్నది. ఈ సైన్యసంరక్షణకై భారతదేశ పురాబడినుండి నూటికి ౫౦ వంతులు వ్యయపరుచబడుచున్నది. విద్యకుమాత్రము నూటికి ౫ వంతులు మాత్రమే కర్చుపెట్టబడుచున్నది.

పైన దెలుపబడిన మూడుతరగతులకు జెందని ఇతర ప్రాంతీయులందరు భారతదేశమునుండినూతన సందేశమును బొందుటకై యాతురతతో నిరీక్షించుచున్నారు. వారికి యుద్ధములందువిరక్తి జనించినది. యుద్ధమారణసాధనములన్నియు మూఢుల సాధనములని గుర్తెరుంగగలిగిరి. గడచిన యూరోపా మహా సంగ్రామమున యుద్ధభూమియందు 9 కోట్ల మంది ప్రాణములను గోల్పోయిన దృశ్యమును తలంచినంతనే వారి హృదయములు కంపింపసాగును. వారందరును ప్రపంచశాంతినే కోరుచున్నారు. ఈ సందర్భమున ప్రపంచమంతటికి యీ భారతదేశమే నూతన సందేశమొసంగుటకు తగియున్నది. ప్రస్తుతమీదేశములో నడచుచున్న శాంతిసమరము విజయవంతమయినచో భారతదేశము ఖండాంతరదేశములకన్నిటికిని విజ్ఞానమునందును, క్రియారూపమునందును నాయక శిఖామణికాగలదు.

భోగముజాతి సంస్కరణావశ్యకత

ఈ భోగముజాతిని సంస్కరించుట

హిందూసంఘమును శుద్ధిజేయుటయే

గతశనివారము నాడు సాయంత్రము సికింద్రాబాదు కేష్మద్ హాలునందు కళావంతుల సంస్కరణావశ్యకతగూర్చి ఆర్. కే. వామదేవ మొదలియారుగారి యాజమాన్యమున సభ జరిగెను. బాజీ కృష్ణారావుగారు బి ఏ బి ఎల్ అధ్యక్షులైయున్నకొనుచు భోగముజాతిని సంస్కరించుట హిందూసంఘమును శుద్ధిపరచుటయని తెలిపిరి. గుంటూరు సనాతనధర్మ మండలి అధ్యక్షురాలగు శ్రీమతి ఇప్పగుంట వేంకమాంబగారు ఈ భోగ్యపన్యాసములో నుండిరి వీరుకళావంతులు ఒక జాతివారు కారనియు, వీరన్నిజాతులలోనుండి గలరనియు, ఇట్టి భోగముజాతి యుండుటకు హిందూసంఘము నెంతో సిగ్గుచేటనియు, కనుక శ్రేష్ఠులతో పెకిలించి వేయవలయుననియు, శుభకార్యములయందు ఇట్టి అపవిత్రమైన స్త్రీలను గౌరవించుట కుటుంబీకులు తమ గృహములకు రానిచ్చుట కూడని దనియు ఈ కళావంతులు వృద్ధాప్యమున జీవనోపాధి గానక పలుకష్టముల పాలగుచుండిరనియు, కనుక మనము వారికి సహాయము చేయవలయుననియు, యువతులకై ఆశ్రమముల స్థాపింపవలయుననియు తెలిపిరి. అనంతరము అధ్యక్షుల ఆజ్ఞగైకొని వేంకమాంబగారు తాము రచించిన భగవద్గీత వ్యాఖ్యానమునకు ధనసహాయము చేయుటకై విన్నవించిరి.

అనంతరము కళావంతుల సంఘ కార్యదర్శులగు మంగళగిరి సీతారామయ్యగారు కళావంతుల సభను వార్షిక నివేదిక జదివిరి. ఈ సంఘముయొక్క అధ్యక్షులగు శ్యామారావుగారు పురోహితులచే ఇట్టి భోగముజాతిని సృష్టించుచున్న కారణముల నుడివిరి. శతావధాని రామకృష్ణశాస్త్రిగారప్పుడే రచించిన కొన్ని పద్యములను జదివిరి. వేదాంతము లక్ష్మీకాంతశాస్త్రిగారు కూడ ఇదేవిషయమున ఉపన్యసించిరి. అధ్యక్షుల ఉపసంహారవాక్యముల పిమ్మట, కృతజ్ఞతతో సభ ముగిసెను.

విజ్ఞప్తి

శ్రేయాంసి బహువిఘ్నాని యను నార్యోక్తి ప్రకారము వరంగల్లు వాస్తవ్యులగు శ్రీమాన్ రంగయాల శ్రీరంగాచార్యులుగారు ప్రాయముచిన్నదైనను సుబుద్ధిగలవారగుటచే కేవలము భగవద్భాగవత కైంకర్యేచ్ఛ గలవారలై మీ మీ సహాయముల వలన ఇల్లందకుంట, జీడికల్లు స్థలములలో నుత్సవ సమయముల యందు వర్ణాశ్రమ భేదములేక అన్నదానము జరుపుచున్న దాబాల గోపాలమునకు గూడా వెల్లడియై యున్నది. కాని శ్రీమాన్ గారి అన్నదానమను కైంకర్యమును కొందరు అసహన పరులగు శ్రీవైష్ణవులు జూచి సహించియో సహించకయో తదీయారాధన విఘ్నము చేయ దలంచిరను నభిప్రాయము కనుపడుచు యీ వత్సరము తదీయారాధన మేమే జరిపెదమని ప్రగల్భంబులు పలుకుచు స్వోదర పూరిత పోషణాభిప్రాయులై సంచారమొనర్చుచు ధనార్జనము చేయుచున్నటుల తెలియుచున్నది. అయ్యది ఎంతవరకు నిశ్చయమో యెఱుంగను, పై అన్నదానమునకై తమతమ వాఙ్మనోలిఖిత దత్తపూర్వకమగు వాటికై సత్యమునమసరించి తమ తమచందాల ద్రవ్యమును మనకు పూర్వాపరచితులగు పై శ్రీమాన్‌గారి కొసంగి మిక్కిలి ప్రోత్సాహకులుగా నొనర్చిన యేతదన్నదానము దిన దినాభివృద్ధియై తద్ద్రవ్యము సార్థకమున బడగలదనివిశ్వాసము

శ్రీ రేవళ్లి నృసింహాచార్యులు విజారాష్ట్ర శ్రీ ప్రథమశతావధాని (మడికొండ)

మైసూరులో పురాతన వస్తుతత్త్వపరిశోధన

2000 యేండ్ల నాటి 3000 వస్తువులు క్రొత్తగాదొరుకుట

ఈ నడుమ చంద్రావళిలోయలో జరిగిన భూగర్భపరిశోధనల విషయమున ప్రస్తుతము మైసూరుప్రభుత్వమువారి యెదుటనున్న నివేదికను బట్టి దక్కను సాంఘిక జీవితమునుగూర్చి చాల విశేషములు తెలియవచ్చుచున్నవి. ఈలోయ నేటి చితల్‌ద్రుగ్ పట్టణమునకు రెండుమైళ్ల దూరములో నున్నది. ఈపరిశోధనలో వెలువడిన వస్తువులవలన 2000 ఏండ్లనాటి దక్కను ప్రజల సాంఘిక జీవితమునుగూర్చిన యంశములు మనకు తెలియుచున్నవి. ఈ దొరికినవస్తువులన్నియు చిన్నవి పెద్దవిగూడ 3000కు పైగా కలవు. వీనిలో సీసపునాణెములు, పనిముట్లు, వెండిబంగారు ఆభరణములు, రకరకముల జపమాలలు, చిత్రింపబడిన కుండలు మొదలగునవి కలవు. ఇందలి నాణెములు క్రీ. శ. 2,3 శతాబ్దములో మైసూరును పరిపాలించిన శాతవాహన, చుటూవంశముల వారినాటివని తెలియుచున్నది. కదంబులకు జెందిన శాసనములును, మరికొన్ని వ్రాతలును అంతకు పూర్వమునుండియుకూడ దక్కన్‌లో లిపి యేవిధముగా పరిణమించినదియు తెలియజేయుట కెక్కువగా సాయపడును.

చంద్రావళి లోయ తూర్పుపడమర దక్షిణములందు కొండలచె నావరింపబడియున్నది. ఉత్తరపు వైపున మార్గము ఒక మైలుదూరమువరకు ఖాళీగానెయుండి అటుతరువాత నొక కొండయున్నది ఈ లోయనుగూర్చి నివేదికలో నిట్లున్నది.

“ఇచట నొక గొప్ప పట్టణముండెడిదనియు (ప్రస్తుతమీలోయలో జనులు నివసించుటలేదు.) ఒక బ్రహ్మరాక్షసుడువచ్చి దానిని నాశన మొనర్చెననియు నొక పుక్కిటిపురాణముకలదు. ఇచట పాతిపెట్టబడియున్న సంపదకు కావలిగా నెవరో యొక వ్యక్తి యెవ్వరికిని తెలియకుండ సంచరించుచుండుననియు కొన్ని కథలిట్టివేకలవు.”

80 ఏండ్లకు పూర్వము మైసూరు ప్రభుత్వము వారు ఇచట నొక కాలువను త్రవ్విరి. అప్పుడెన్నియో సీసపునాణెములు దొరికినవి. నాటినుండియు ఎందరో పరిశోధకులు ముఖ్యముగ వానలు కురిసి వెలిసినప్పుడెల్ల ఇచట పరిశోధనలుగావించి ఎన్ని యోనాణెములు, కుండలు మున్నగువానిని బయటికిదీసిరి. 1928 సంవత్సరములో ఇండియా ప్రభుత్వమువారి పురాతన వస్తుతత్త్వ పరిశోధన శాఖాధికారి ఈ స్థలమునుగూర్చిన వివరములను తెలుపవలసినదిగా మైసూరు ప్రభుత్వమువారిని కోరియుండెను. ఆయేడు పైశాఖవారు ఈ స్థలమున కాలువ దరిని కొన్నిగోతులనుత్రవ్వించి కొన్ని పురాతనవస్తువులను సంపాదించి తమ పరిశోధననుగూర్చి యొక చిన్న నివేదిక ప్రకటించిరి. ఆ నాటినుండియు ప్రభుత్వమువారు పైస్థలమును, దాని యజమానులయొద్దనుండి కొనవలయునని ప్రయత్నములుసాగించిరి. కొంతకాలమునకు యజమానులతోమాట్లాడి ఆ స్థలములో చాల భాగమును ప్రభుత్వమువారు సంపాదించి పరిశోధన సాగించుచున్నారు. ఆ పరిశోధన మూడు విధములుగ సాగుచున్నది.

ఆర్డినెన్సుల ఫలితము

ఒక హర్తాళు వలన ౬ కోట్ల నష్టము కలుగును.

రాజప్రతినిధిజారీ చేసినతొమ్మిదవఆర్డినెన్సు ఇతర యెనమిది ఆర్డినెన్సులవలె భారతదేశమంతటను హర్తాలు జరుగుటకు కారణమయ్యెను. ప్రతి హర్తాలువలన ౬ కోట్ల నష్టము కలుగుచున్నది. భారతదేశముయొక్క సంవత్సర దిగుమతులు ౨౪౫౪౭౬౦౦౦ పౌనులు. ఎగుమతులు ౨౭౧౭౨౧౦౦౦ పౌనులు. అనగా మొత్తము విదేశ వ్యాపారము ౫౧౬౬౮౭౦౦౦ పౌనులు. దీనిని ౩౬౫ దినములతో భాగించిన ప్రతిదినముయొక్క వ్యాపారము ౧౪౧౭౦౦౦ పౌనులని తేలును.

భారతదేశమునందు యుత్పత్తియగు వస్తువులు ఎగుమతికన్న నాలుగంతలని తలంచిన ౧౨౭౦౦౦౦౦౦ పౌనుల విలువగల వస్తువులు న సంవత్సరములో విక్రయింపవలయును. ప్రతినిత్యము ౪౫ లక్షుల పౌనుల వస్తువుల వ్యాపారము జరుగవలయును. అనగా రు ౫కోట్ల ౯౫ లక్షలు. (ప్రతిపౌనుకు రు ౧౩¼ల చొ॥) న వ్యాపారము జరుగవలయును.

ప్రతి ౩౦ జనసంఖ్యకొక దుకాణమున్నదని తలచిన మొత్తము భారతదేశములో ౧౦ లక్షల దుకాణములుండును. ప్రతి దుకాణమునందు ౨రు ఉద్యోగులప్రకారము ౨౦లక్షలఉద్యోగులగుదురు. వీరికి దినము యెనిమిదణాల జీతమునిచ్చినచో దినమునకు మొత్తము ౧౦ లక్షల రూపాయిలజీతములగును. ఈ మొత్తముపై ౫ కోట్ల౯౫ లక్షలలో కలిపిన ఆరుకోట్లగును. అనగా ప్రతిహర్తాలువలన మొత్తము ౬కోట్ల నష్టము కలుగును. దీనిని తొమ్మిదింటితో హెచ్చించిన ౫౪ కోట్లన్నర రూపాయిల నష్టమగును.

ఇంతియకాక దుకాణపు యుద్యోగుల కనీసము యెనిమిది గంటల ఉత్పత్తిచేయు కాలము నష్టమగును. ఈవిధముగ తొమ్మిది హర్తాలులకు ౧౪ కోట్ల ౪౦ లక్షల గంటలు నష్టమగును. దీనివలన ఒక వ్యాపారులకే నష్టము కలుగదు. చెల్లింపవలసిన ధనము సకాలమున కివ్వనందున చాల నష్టము కలుగుచుండును. కనుక ఆర్డినెన్సులగూర్చి వ్యాపారులందరును తమ వ్యతిరేకాభిప్రాయము గనుపరుచవలయును.

ఇప్పటికి మొత్తముమీద పురాతన వస్తుతత్త్వ శాఖవారు 15,000 శాసనములను సంపాదింపగలిగిరి. వీనిలో ఈ నడుమ కనుగొనబడిన రాగిశాసనములు కొన్నియున్నవి. ఇవి క్రీ. శ. ౮ వ శతాబ్దమునాటి రాష్ట్రకూట సామ్రాజ్యమునుగూర్చి యనేక విశేషములను దెలుపుచున్నవి. వీనిని బట్టి శాతవాహనులు, చుటూలును పరిపాలనసాగించిన సంగతి మాత్రమే కాక కేలడి, కేలడి వంశముల పోరాటములు జరుగుచుండెననియు, కేలడి వంశీయులు శృంగేరి మఠమును నాశన మొనర్చిరనియు గూడ స్పష్టమగుచున్నట్లు తెలియుచున్నది. ఈ శృంగేరి మఠమునుగూర్చినసంగతి మైసూరు పురాతత్త్వ చరిత్రలో నుదాహరింపబడి యున్నది.

రౌండుటేబిలు సభ ప్రతినిధులు

ప్రతినిధుల పరస్పర సంప్రతింపు

రౌండుటేబిలుసభకొరకు లండనుకువచ్చిన భారతీయ ప్రతినిధులందరు విపులముగా పరస్పరము సంప్రతించుకొనుచున్నారు. ఇదియొక విషయము ప్రారంభచర్య పరిస్థితులను కూలముగా నున్నచో సభ ఫలప్రదముగా ప్రారంభమగుటకిది సహాయభూతమగు కొరకు భారతదేశమున కంతటికిని అనగా బ్రిటిషు ఇండియాకును స్వదేశ సంస్థానములకును గూడ వర్తించునటులుగా ఫెడరలు రాజ్యాంగ విధానమును వెంటనే యేర్పాటుచేయవలెనని తాత్కాలికముగా నిప్పుడొక సూచన చేయబడియున్నది. దీనిని కొనసాగించుటకు చాల యిబ్బందులు కలవని వాదమును హిందూ మహమ్మదీయులు కొన్ని గొప్ప సంస్థానముల ప్రభువులు యిద్దరు అంటెను విశేషరీతితో చెప్పిరి బ్రిటిషు యిండియా ప్రతినిధులలో కొందరు చాల ఆవిశ్వాసమునే వెల్లడించిరి.

ప్రతినిధుల చర్చలు

ఇంకను సభకు ౧౭ వ తేది చాల దూరముగ నున్నది. ఇచటకు వచ్చిన భారత ప్రతినిధులకు ప్రొద్దు విసుగు చున్నది. సదా వారు ఇష్టాగోష్ఠి చర్చలు ప్రారంభ ఒడంబడికనుగూర్చి మాట్లాడుచున్నారు. ఈ చర్చలకు అంతులేకున్నది. వ్యవహారము గట్టిగా చర్చించుటకు నిర్దిష్ట ప్రయత్నములను జేసిరి. ఏమియు తేలలేదు. ఆదివారమునాడు ఇచట ౩౫ గురు ప్రతినిధులు సమాశమయిరి. చర్చలు ప్రారంభించిరి. సర్దుబాటుజేయవలెనని మహాత్మా గాంధీగారనిరి. ఇప్పుడిట్టి తీర్మానములజేయుట మంచిదికాదనిరి. అట్టి తీర్మానములను చేటినందు వలన తొందరపడినవారగుదుము ప్రతినిధులందరును వచ్చినపిదప చర్చించిన బాగుండెదరని ప్రస్తుతమీచర్చ వాయిదావేయవలెనని ప్రతినిధులందరును కోరిరి సభ అంతటితో ముగిసినది మరల నవంబరు ౨ వ తేదీని గూడుటకు నిశ్చయించుకొనిరి.

చర్చిలుగారి ప్రకటన

రౌండుటేబిలు సభవారికి ఇండియాకు డొమినియను ప్రభుత్వమును తయారుచేయు అధికారమున్నదని భారతీయులనుకొనుచున్నారు. ఈ యభిప్రాయమును బ్రద్దలుకొట్టుట చాల ముఖ్యము డొమినియను ప్రభుత్వమును తయారుచేయుటకెంతమాత్రము అధికారములేదని స్పష్టముగ తెలియజేయవలెను. రౌండుటేబిలు సభ సలహాలుమాత్రము చేయుటయే, ఆటు పిమ్మట చేయబడెడి రాజ్యాంగవిధానమును పార్లమెంటు రెండుసభలవారును శాసనముగ జేయవలసి యున్నదని చర్చిలుగారు చింగ్‌ఫర్డులో ఉపన్యసించుచు తెలియజేసిరి.

పాశ్చాత్య నాగరికత

యాకూబ్ అర్చిబిషప్పుగారి యుపన్యాసము

“భారతదేశమునందలి ప్రజలు పాశ్చాత్య నాగరికత వలన కలుగుచున్న నష్టకరమగు ప్రోత్సాహమును విరోధించుటకే యిప్పుడు భారతదేశమునందు అస్పష్టమిషను బుద్ధిపూర్వకముగా యేర్పరుపబడెను. బ్రిటిషు దొరతనమువారు భారతీయులకొరకు మన్న శాసనవిద్యాయముకు వీశాల జీవిత మును ప్రవేశపెట్టుటయునుగూడ భారతీయ సంఘమునకు సర్వనాశనకరముగానే యగును. ఈ అవగాహనను తొలగించుటకే కలకత్తా విశ్వవిద్యాలయమున అస్పష్టమిషనువారు పనిని ప్రారంభించిరి వారి కేంద్రస్థానములలో నిదియొకటి. గాంధిగారు పాశ్చాత్య నాగరికతయొక్క పద్ధతులను అనాగరికతకు దారితీసినవానిని విరసించుట కేవలము రాజకీయమునకు మాత్రమేకాదు లోకవిషయములన్నియును ప్రాంతియాలకు చేయుని భావించుచున్నట్లు సారళ్యకొరకు భౌతికమునందుగల సామర్థ్యమెక్కువనే గాంధిగారటులు విరసించుచున్నారు. భగవంతుని శక్తికి సర్వప్రపంచమును లోబడియే యున్నదని నిరంతరము బోధించుచుండుటయే పూర్వస్థితి సిద్ధాంతమే ప్రస్తుతము భారతదేశమునకు ముఖ్యావసరమయి యున్నది.

గోలకొండపత్రిక
ప్రమోదూతనామ సం॥ కార్తీకశు॥ ౧౦
శనివారము

వ్యవసాయాభివృద్ధి

గతసంచికయందు వ్యవసాయకుల సంఘము గూర్చి తెలిపి యుంటిమి. ఈ సంఘము స్థాపింపబడుట దేశాభివృద్ధికి శుభ సూచకమని చెప్పవచ్చును. ఏలయన రైతాంగము వృద్ధిజెందిన దేశపు ప్రజలలో ప్రతిశతి ౮౦మంది అభివృద్ధిజెందినవారగుదురు. కాని హైదరాబాదు నగరమున ఈ సంస్థ స్థాపింపబడగనే రైతులకష్టములు గట్టెక్కజాలవు. ప్రతిపల్లెయందు దీని శాఖలు స్థాపింపబడవలయును. రైతుల ఇబ్బందులగూర్చి ప్రభుత్వమువారు శ్రద్ధవహించి వానిని నివారించుటకై ప్రయత్నించవలయును. ప్రతిరైతుకు ప్రాథమిక విద్యనేర్పి క్రొత్తపద్ధతులపై వ్యవసాయమెట్లు చేయవలయునో బోధించవలయును. వారికి విద్య వచ్చినచో సాంఘిక దురాచారములన్నియు నిర్మూలమగును. ఆర్థిక ఇబ్బందులు కూడ కొంతవరకు నమసిపోవును. అయినను ప్రభుత్వమువారు కొన్ని సదుపాయములు చేయవలసియున్నది. ఆర్థిక దుస్థితిబోవుటకు రైతులకొఱకే పరపతి సంఘములు స్థాపింపబడినవి. కాని వాని వలన అనుకొనినంతి లాభము కలుగుటలేదు. ఏలయన సంఘములు సక్రమపద్ధతులపై నడపుటకు రైతులకు విద్యరాదు. సహకార శాఖోద్యోగులు వారికి బోధించుటకు ప్రయత్నింపరు. కనుక ఇప్పుడు గ్రామములలో పలుకుబడిగలవారే ఈపరపతి సంఘముల నుండి లాభము పొందుచున్నారు. అందువలన ప్రతిపట్టణమునందు రైతులకై రాత్రి పాఠశాలలు నెలకొల్పుట ముఖ్యాతి ముఖ్యము.

రెండవ విషయము భూమిశిస్తు, గ్రామాధికారులయొక్కయు, పోలీసు శాఖాధికారుల యొక్కయు, ఇబ్బంది యనవచ్చును. రయ్యత్ వారి బందోబస్తు కనిపెట్టినవారు భూమి సత్తువను బట్టి శిస్తు నిర్ణయింపబడునవనియు, ప్రతి ౧౫ లేక ౨౦ సంవత్సరముల కొకసారి శిస్తులో మార్పులు చేయబడుననియు, ప్రకటించిరి. కాని ఇప్పుడు దానికి వ్యతిరేకముగ జరుగుచున్నది. భూమి శిస్తు తగ్గించుట కలలోనిమాట. ప్రతి రివిజనుకు ప్రతిశతి ౫౦వరకు హెచ్చింపబడుచున్నది. భూమిసత్తువ గూర్చి విచారించబడుటలేదు. ధరలు హెచ్చినవనియే ప్రభుత్వమువారు దృష్టియందుంచుకొనుచున్నారు. కాని ధరలు హెచ్చినకొలది సేద్యగాండ్రకు ఇతర వ్యయములుగూడ హెచ్చుచున్నవని తలంచుటలేదు. ఆర్థిక శాస్త్రరీత్యా చూచిన ప్రస్తుత హాలీ రూపాయి విలువ తగ్గిపోయినది. పూర్వమొక రూపాయికి వచ్చు వస్తువులు ఇపుడు పది రూపాయలకు కూడ లభించుట దుస్తరముగనున్నది. దీని కారణమును వివరించుటకిది స్థలము కాదు. రైతులకు పంటలు పూర్వమువలె పండకున్నను పూర్వముకన్న హెచ్చు శిస్తుకట్టుచుండుటచే అప్పులపాలగుచున్నారు. వారు పండించిన ధాన్యము భూమి శిస్తుకై చేయుచున్న ఋణముల వడ్డీకే సరిపోవుటలేదు. కాన ఈ విషయము ముఖ్యముగ వ్యవసాయకుల సంఘమువారాలోచించదగియున్నది.

దీనికితోడు రైతుల గ్రామాధికారులతోను ఇతర ప్రభుత్వాధికారులతోను, పెక్కు ఇబ్బందులు గలవు. గ్రామాధికారులు తమ సంసార భారమంతయు గ్రామరైతుల పైన వేయుదురు. వీరుగాక తహసీలుచప్రాసీ మొదలుకొని పెద్దఅధికారి వరకు రైతులుసంతుష్టి పరుచవలయును. లేనిచో ముప్పతిప్పలుపెట్టి మూడుచావులసీరు త్రాగించెదరు. ప్రభుత్వ ఖజానాకెన్ని విధముల ఖర్చులుండునో, అన్ని ఖర్చులు పద్దులు, బీదరైతుల స్వల్పాదాయమునకు గలవు. కనుక వ్యవసాయకులకు విద్యనేర్పించినను నేర్పించకున్నను, వారికి కృషి గూర్చి నూతన పద్ధతులు తెలిపినను తెలుపకున్నను, భూమి శిస్తు. అధికారుల ఇబ్బందినుండి మాత్రము తక్షణము రక్షణకావలసి యున్నది. ఇది జరిగినచో వారియొక్క ఆర్థిక దుస్థితి సగము వరకు తొలగిపోవును

దేశమునందు వ్యవసాయ మభివృద్ధిజెందవలయునన్న వ్యవసాయశాఖ స్థాపించినంతనే లాభము లేదు. ఈవిషయమున మైసూరు సంస్థాన మాదర్శము కానున్నది. అచట వ్యవసాయాభివృద్ధి సంఘము వారు కొన్ని సూచనలు గావించిరి. వానిని స్థలాంతరమున ప్రకటించి యున్నాము. అదేవిధముగ మనరాష్ట్రమున బాలురకు ప్రారంభ దశ నుండి వ్యవసాయముపై అభిరుచి గలిగించుటకు విద్యాప్రణాళికయందు యేర్పాటులు గావించిన త్వరలో వ్యవసాయమభివృద్ధి జెందగలదు. కనుక ఈ విషయములపై వ్యవసాయకుల సంఘమువారు శ్రద్ధవహించుటకై కోరుచున్నాము.

స్థానిక వార్తలు

రాధాబాయి శిశుపోషణగృహము

శ్రీమతి రాధాబాయి శిశుపోషణగృహ శంకుస్థాపనము రెసిడెంటుగారు నవంబరు నెల ౧౦ తేదిన చేయుదురు. ఈ సందర్భమున రాజా ధర్మ రాజగీర్జిగారు ఉపహారవిందొసగెదరు.

(ఎచ్. ఎక్.)

నిజాంరైల్వేకు నష్టము

గత ఆరు నెలలలో వ్యాపారము పడిపోయినందున నిజాంరైల్వేకు అయిదు లక్షల నష్టము కలిగెనని తెలియుచున్నది. (ఎచ్. ఎక్.)

వితంతూద్వాహచట్టము

పూర్వపు న్యాయమూర్తులగు పండిత కేశవరావుగారు వితంతూద్వాహము, వారసత్వపు హక్కుగూర్చిన చట్టము మన శాసన సభయందు ప్రవేశపెట్టియుండిరి. దానిని శాసన సభవారు ప్రజాభిప్రాయమునకై ప్రకటించి యున్నారు. ఇంతియకాక మూడు (౫౦) ప్రముఖుల అభిప్రాయముగూడ గైకొనబడును. ఇది బహెమన్ నెల ౧౦ తేదిన జరుగు శాసనసభా సమావేశమునందు ఆలోచింపబడును. దీనిపై అభిప్రాయము ప్రజలు లేక ప్రతినిధులద్వారా సభయందు తెలుపవచ్చునని ప్రకటింపబడినది.

"దక్కన్ స్టార్"

ఈ ఇంగ్లీషువారపత్రికను పత్రికాధిపతులు కొన్ని కారణములవలన నిలిపివేసిరి.

(ఎచ్. ఎ.)

హార్డీకరుగారు

ఇంజనీరులగు హార్డీకరుగారికి ఆజూరు ౧౮ వ తేదినుండి ౨౭ రోజుల సెలవొసగబడినది.

ఎస్. పి. జి. పాఠశాల

సికిందరాబాదునందలి ఈ పాఠశాలకు ౧౩౩౯ ఫ. ఆబాన్ నెలనుండి ౧౩౪౦ ఫ మెహరు ఆఖరువరకు సహాయమొసగుటకు అంగీకరింపబడినది.

నాలుగుజాతుల క్రికెటుపందెము

ముసల్మానులును, హిందువులును, బుధ, గురు శుక్ర వారములు ఆడిరి. ముసల్మానులే గెలుపొందిరి. ముసల్మానులు మొదటి ఇన్నింగులో ౧౩౨ ను, రెండవఇన్నింగులో ౨౫౩ ను, చేసిరి. హిందువులు మొదటిఇన్నింగులో ౧౨౫ ను, రెండవ ఇన్నింగులో ౬౫ ను, చేసిరి.

పైనలు రేపు యూరోపియనులకును, ముసల్మానులకును, ప్రారంభమగును.

డివిజన్ ఆఫీసరు వరంగల్లు

మౌల్వీ ఖాజా బషీరొద్దీన్ సా॥కు ఆజూరు ౧౫ వ తేదినుండి ౨౭ రోజుల సెలవొసగబడినది.

సిర్పూరు తహసీల్దారు

సయ్యద్ అబూ తురాబ్ సా॥ కు దైనెల ౧౯వ తేది నుండి ఒకనెల సెలవంగీకరింపబడినది వీరిస్థానమున పేష్కారలగు మౌల్వీ ఖాదర్ హుసేన్ సా॥ పనిచేయుదురు.

యునానీవైద్య పరీక్షలు

ఈపరీక్షలు ఖుర్దాదు నెలలో జరుగునని తెలియుచున్నది. (ఎచ్. ఎక్.)

మోటారులకై అప్పుపద్ధతి

మోటారుకొరులకై ప్రభుత్వాకొరకు లాసగు అప్పు దరఖాస్తులు ప్రభుత్వమునకు చేరవలసిన తర్వాత మంజూరి గైకొనవలయునని యుప్రభుత్వమువారు ప్రతిసంవత్సరము ౩౦ వేల రూపాయల మట్టుకు అప్పుటి వ్వెడ్డవలయు, అర్థికశాఖవారు ప్రకటించియున్నారు ఈ దరఖాస్తులు అర్థిశాఖా సంస్థలద్వారా దైనెలవరకు పంపవలయును.

సైన్యాధిపతి వేతనము

బ్రిగడియర్ నవాబు యాస్టారియారజ్డౌలా బహాదురు నవాబు అఫ్సరుల్ ముల్కు బహాదురు కిర్తిశేషులైన నాటినుండి అనగా అర్దిబెహెష్తు ౧౪ వ తేదినుండి ౫,౧౫౦౦ వేతనము. అలవెన్సును నొసగుటకు ప్రభువుగారు ఆజ్ఞాపించిరి

ప్లేగు రిపోర్టు

ఆజూరు ౨౫ తేదిన చ. ఎర్ గూడెములో ౧ రును మార్కెట్ బజారులో ౨ రును, మహబూబ్ చౌకులో ౧ రును, సుల్తాన్ షాహిలో ౨ రును, గౌలీపురములో ౧ రును చాదరుఘాటులో ౨ రును, వ్యాధిగ్రస్తులైరి నూర్ఖాన్ బజారులో ౧రును చాదర్ ఘాటులో ౨ రును మరణించిరి మొత్తము ౫ గురు వ్యాధిగ్రస్తులైరి ౩గురు మరణించిరి; వ్యాధి ప్రారంభమయిన నాటినుండి ౧౫౫ గురు వ్యాధిగ్రస్తులై ౧౧౩ గురు మరణించిరి.

సికింద్రాబాదులో హర్తాల్

పండిత్ జవాహర్లాల్ నెహ్రూ గారికి ౨ సంవత్సరములు శిక్ష విధింపబడినందులకు సికింద్రాబాదులోని బట్ట దుకాణములన్నియు నేడు మూయబడియున్నవి. పోలీసువారు కొన్ని దుకాణదారులకు నేడు దుకాణములను మూయరాదని విచారించిపోయినారని తెలియుచున్నది.

(మాధవేశ్వర)

గుజరాతు పన్నుల నిరాకరణోద్యమము

భారత దేశము స్వతంత్రము పొందు కానిది పన్నులు చెల్లించబడవు

పోలీసువారు గ్రామములకు వెడలి రైతుల అరెస్టుచేయుచున్నారు.

కాని రైతులు పన్ను చెల్లించకుండుటకు కృతనిశ్చయులై యున్నారు.

రైతులు ౧౫ కోట్లఆస్తి విడచిపెట్టిపోయిరి. కాంగ్రెసుఆశ్రమములనుపోలీసు వారు వశపరచుకొనుచున్నారు.

అక్టోబరు ౨౩ తేదీన మీరాబెన్ పటేల్, బ్రేయిల్సుఫోర్డుగార్లు బోర్సద్ తాలూకాలో పెక్కు గ్రామములను దర్శించిరి. వారు యీ తాలూకా విడచి బరోడాస్టేటుకు వెడలిపోయిన రైతులను కలసిరి. వీరందరు పోలీసువారు చేసిన చర్యలను నివేదించిరి. పోలీసువారు రైతులను బాగుగ కొట్టియుండిరట. బరోడాస్టేటు రైతులనుకూడ కొట్టిరట. ఒకని ఎద్దులబండి ఇతర సామాను వశపరచుకొనిరట, అతడు తాను బ్రిటిషు రైతును కానని చెప్పినను! ఒకరోజు పోలీసు స్టేషనులో నుంచిరట. [illegible] విడిపించుటకై పోయిన మిత్రునికి ఇదేగతి పట్టెనట. పోలీసువారు నేటికిని ఆ గ్రామములో తిరుగుచున్నారట.

ఖైరా అధికారులు బరోడాస్టేటు సరిహద్దులు దాటిపోయి అనేకమందిని అరెస్టుచేసిరని తెలియుచున్నది. అరెస్టుచేయబడిన వారిలో బరోడా రైతులుకూడ నున్నారు.

బోర్సదునందు బ్రేయిల్సుఫోర్డుగారు మహమ్మద్ దాసగు మోహన్‌లాలుషా గారితో సంభాషించుటకు పోగా ఒకపోలీసు సబ్ఇన్స్పెక్టరువచ్చి బోర్సదు తాలూకా కాంగ్రెసు కార్యదర్శియగు దాదా భాయిపటేలుగారిని అరెస్టుచేసెను. బ్రేయిల్సుఫోర్డుగారి మోటారును వశపరచుకొనినానని కారునుండి అందరిని దిగుటకై ఆజ్ఞాపించెను. మీరాబెన్‌గారు ఏచట్టముపై వశపరచుకొనబడుచున్నదని సబ్ఇన్స్పెక్టరును ప్రశ్నించిరి. దానికి సబ్ఇన్స్పెక్టరు ఆకారు ఆశ్రమసంఘమువారిచే వాడబడుచున్నది కాన వశపరచుకొనబడుచున్నదని జవాబిచ్చెను. దానిపై మీరాబెన్‌గారు ఆమోటారును బ్రేల్సుఫోర్డుగారు అహమదాబాదునుండి అద్దెకుతెచ్చిరనియు కనుక వశపరచుకొనబడరాదనియు, తెలిపిరి. లైసెన్సు ముమ్మారు పరీక్షించిన పిదప సబ్ఇన్స్పెక్టరు కారును విడిచిపెట్టెను.

కమిష్నరురాక

అక్టోబరు ౨౩ తేదీన సూరత్‌పట్టణమునకు ఉత్తరడివిజను కమిష్నరులగు గారెటు గారు వచ్చిరి. చుట్టుప్రక్కలు పాడుబడియుండెను. వారచట రెవెన్యూ అధికారులతో కాలముగడిపిరి. రైతులతో సంభాషించుటకై వారుపోగ రైతులెవరును లేకుండిరి. ఏలయన వారింతకుముందే అచటినుండి తమ ఆస్తులతో వెడలిపోయియుండిరి.

బ్రేల్సుఫోర్డు అభిప్రాయము

ఇటీవల ఇంగ్లండునుండివచ్చినలేబరు పక్షపత్రికా [illegible] బ్రేల్సుఫోర్డుగారు గ్రామముల సంచారముచేసి దిగువ అభిప్రాయమొసగిరి:—

నేను కళలారా విన్న విషయములనిప్పుడు కన్నార చూచుచున్నాను. రైతులు సమరము సల్పుటకు కృతనిశ్చయులై యున్నారు. వారు కష్టములనోర్చుటకు సంసిద్ధులై యున్నారు.

కమిష్నరు ప్రోత్సాహము

కమిష్నరు కొందరు రైతులగాంచి వారిని మరల గ్రామములకువచ్చుటకై ప్రోత్సహించిరి. వారు సత్వరులవలె వచ్చి భూమిశిస్తు చెల్లించుటకును రైతులకు తెలిపిరి.

రైతుల మారెను నివాసములు

బార్డోలీతాలూకాలోని ౧౫౫ గ్రామముల వారు స్వరాజ్యములేంది పన్నులు చెల్లింపమని నిశ్చయించుకొనిరి. వీరు తమ పెంకుటాతల గృహములను గూడ విడిచిపెట్టియున్నారు. కష్టించి సైరుచేసిన పంటలకు తిలోదకములు విడిచియున్నారు. వీరు విడిచిపెట్టిన మొత్తము ఆస్తి దాదాపు ౧౦ కోట్లుండవచ్చును. వీరందరు సమీపమునసున్న బరోడారాష్ట్రములో నివసించుచున్నారు. వీరచట గుడిసెలు వేసికొనియున్నారు. ఇట్టిబాధ లనుభవించుట యెన్నాళ్లు మీరుండెదరనిఅందరు రైతుల ప్రశ్నించగ, వారు భారతదేశమునకు స్వాతంత్ర్యము వచ్చువరకని జవాబొసగిరట. దీనిపై మీ [illegible] మహాత్ముడు, లేక సర్దారుచెప్పిన భూమిశిస్తు చెల్లింపవలెనని కలదు గదాయని ప్రశ్నించగ వారు అది నిజమేకాని మహాత్ముడైనను యిమను స్వరాజ్యమురానిది భూమిశిస్తు చెల్లించుమని చెప్పునగదా అని ప్రత్యుత్తర మొసగిరి. పంటలుకూర్చి ప్రశ్నింపగ వానిని ప్రభుత్వమునకు దానమొసగితిమని చెప్పిరి.

కాంగ్రెసు కార్యాలయములు

కాంగ్రెసు కార్యాలయముయొక్క [illegible] ఆశ్రమములను పోలీసు వారు వశపరచుకొనిరి. బార్డోలీఆశ్రమమున కిప్పుడుపోలీసులున్నారు.

కాంగ్రెసునాయకుల విడుదల

సర్దారు వల్లభభాయి పటేలు, జయరాందాసు దౌలత్‌రాం, పాళ్కరు, మేఘాణిగార్లు నవంబరు ౯ వ తేదీన విడుదల చేయబడుదురు. వల్లభభాయిగారు కొన్నిరోజులుమాత్రమే బొంబాయినగరమునందుండి అటుపిమ్మట గుజరాత్ రాష్ట్రములో స్థితిగతులు స్వయముగ తెలిసికొనుటకు పర్యటనము సలిపెదరు.

౧౫౦ మంది హతముచేయబడిరి

౧౫౦ జపానీయులు ఫోర్మోసాలో అడవి జాతులవారిచే హతమొనర్పబడిరి. వీరిలో ౨౦ మంది బాలికలుండిరి.

వివిధవార్తలు

[illegible] ప్రతినిధి

గోశెల్ ప్రభుత్వము భారతదేశ రాజ్యప్రతినిధిగ నియమించుట కంగీకరించునట్లు లండనుపత్రికలు తెలుపుచున్నవి.

అలహాబాదులోఅరెస్టులు: శిక్షలు

అలహాబాదునగరమున గుజరాతుదినము సందర్భమున [illegible] జరిగిన [illegible] బందాలో కాంగ్రెసు [illegible] [illegible] విధింపబడెను. [illegible] జిల్లా [illegible] వాలంటీరులు అక్టోబరు ౨౩ వ తేదీన అరెస్టుచేయబడిరి. [illegible] కాంగ్రెసు [illegible] కార్యాలయముపై పోలీసువారు [illegible] అరెస్టుచేసిరి

[illegible] గారు

[illegible] సంవత్సర విడిశిక్షయు విధింపబడెను

౧౫౦ గృహములు కూలిపోవుట

[illegible] తాలూకాయందు [illegible] ౧౫ గ్రామములలో పెక్కు [illegible] కూలిపోయినవి. ఆ గ్రామములలో [illegible] గృహములకన్న [illegible] కూలిపోయినవి [illegible] ప్రయాణీకులు [illegible] పోయిరి. [illegible] ఒక స్త్రీమరణించెను. [illegible] ఒక స్త్రీ ప్రమాదము [illegible].

కలకత్తా కార్పొరేషను

పండిత జవాహరిలాలు [illegible] గారు శిక్షింపబడుట [illegible] అరెస్టుచేయబడుటచేతను కలకత్తా కార్పొరేషను సమావేశ[illegible]. [illegible] జవాహరిలాలుగారికి విధించబడిన [illegible] కౌన్సిలరులు [illegible]. [illegible] కార్పొరేషను [illegible] ప్రకటించిరి. [illegible] తెలుపలేదు.

పార్లమెంటు సభా ప్రారంభము

అక్టోబరు ౨౮ వ తేదీ శ్రీ జార్జి చక్రవర్తి పార్లమెంటును ప్రారంభించెను. వారు ప్రారంభోపన్యాసమునందు రౌండుటేబిల్ సభ ప్రారంభము చేయుదుమని తెలిపిరి.

[illegible] అంతరించుట

అక్టోబరు నెల ౨౫ వ తేదీతో [illegible] అంతరించెను. [illegible] స్వాతంత్ర్య [illegible] [illegible] కారాగారము [illegible] తెలుపుకొనెను. [illegible] ౫ రోజుల [illegible] ఆరంభింపబడెను.

ఇతనికి [illegible] [illegible] మహాత్మునకు [illegible] [illegible]

మహాత్ముని [illegible] ప్రకటించబడినది. మహాత్ముడు [illegible] [illegible] [illegible] [illegible] ప్రకటించినది.

మైసూరు విద్యార్థులకు కఠిన శిక్ష

[illegible] రాజకీయ [illegible] [illegible] ప్రకటించి [illegible] విద్యార్థులు [illegible] [illegible] [illegible] సూచింపబడినది.

చెన్నరాష్ట్ర శాసనసభ

[illegible] తేదీన చెన్నరాష్ట్ర శాసనసభ ప్రారంభమగును. [illegible] [illegible].

చిన్నవయస్కులకై న్యాయస్థానము

[illegible] చిన్నవయస్కులకై ప్రత్యేక న్యాయస్థానము నెలకొల్పబడినది. [illegible] [illegible] న్యాయాధిపతి[illegible] నియమింపబడిరి.

సికింద్రాబాదు లో వార్తలు

సేన్ గుప్తగారి విచారణ

ఢిల్లి నగరమున జె. ఎం. సేన్ గుప్తగారి విచారణ జరిగినది. వీరిపైనను రాజద్రోహ నేరము మరియొక నేరమును మోపబడినది. తీర్పు వినిపింపబడలేదు. వీరు తమస్థానమున కాంగ్రెసు అధ్యక్ష పదవి కెవరిని నియమించలేదు. వలయున ఈ లోపలనే సర్దారు వల్లభభాయి పటేలుగారు విడుదల కానున్నారు.

హర్తాలు

కాంగ్రెసు అధ్యక్షులగు పండిత జవాహరిలాలు నెహ్రూగారికి శిక్ష విధించుటచే అక్టోబరు ౩౦ వ తేదిన బొంబాయి నగరమున హర్తాలు చేయబడెను. కార్పొరేషన్ సమావేశముగూడ నిలిపి వేయబడెను. విద్యార్థులుకూడ పాఠశాలకు వెడల లేదు.

పండిత జవార్ హాలాలు నెహ్రూగారు.

వీరికి ౨ సం॥ల కఠినశిక్ష విధింపబడెను.

లాఠీ ప్రయోగ నిరసనము

గత ఆదివారమునాడు సికింద్రాబాదు మయిదానమున జరిగిన లాఠీ ప్రయోగమును నిరసించుటకై అక్టోబరు ౩౦ వ తేదిన ఆజాదు మయిదానము లో సభ జరిగెను. జమ్నాదాసు ద్వారకదాసు [illegible] గారు అధ్యక్షత వహించిరి. [illegible] గారు బ్రిటిష్ వ్యాపారులనుండి ధనము రాబట్టుకొనుటకు ప్రబోధించిరి. ఇదేవిధముగ బొంబాయి వర్తకులు పోలీసువారి చర్యల నిరసించుచు గవర్నరుగారికి తెలిపిరి.

ఉచితము ఉచితము

౩ గడియారములు ౩ రూపాయిలకు

ఆశ్చర్యపోకుడు

మీ కష్టముకాని కో [illegible] నొసగబడును.

మా కోహినూరు [illegible] యొక్క ఆరు సీసాలు [illegible] (ప్రతి సీసా వెల [illegible]) ఒక అందమైన చేతి గడియారమును, ఒక [illegible] గడియారమును గొలుసుతో సహా, [illegible] గంటలకు [illegible] యిచ్చునట్టి జర్మన్ "బీ" [illegible] ఇవ్వబడును. గ్యారంటి మూడు సంవత్సరములు. తపాల చార్జి అదనము ప్రత్యేకము.

THE UNIVERSAL WATCH CO
103 Hari Ghosh Sreet
[Dept No 65] CALCUTTA

పురపారిశుద్ధ్య సంఘ సమావేశము

(మా ప్రత్యేక ప్రతినిధి)

ఈరోజు ఉదయము ౮-౧౫ గంటలకు పురపారిశుద్ధ్య సంఘ ౧౩౪౦ ఫ. ద్వితీయ సమావేశము ఉన్నత న్యాయమూర్తులును సంఘ ఉపాధ్యక్షులును నగు పండిత రాయె విశ్వేశ్వరనాథుగారి యాజమాన్యమున జరిగెను. ౨౨ గురు సభ్యులలో ౧౭ గురు విచ్చేసిరి.

౭-౫౦ గంటలకే పండితరాయె విశ్వేశ్వరనాథుగారు విచ్చేసిరి వీరువచ్చి సమావేశము హాలు నందు గల కుర్చీలను, బల్లల పైనుంచు కాగిదములు మొదలగునవి పరిశీలించిరి. ౮-౧౫ గంటలవరకు ఇరుగురు సభ్యులు విచ్చేసిరి. అపుడే సభాకార్యక్రమము ప్రారంభమై దిగువ విషయములగూర్చి చర్చ జరిగి తీర్మానింపబడెను:—

జె. ఎం. సేనగుప్తాగారు.

కలకత్తా కాంగ్రెసు అధ్యక్షులగు వీరు అప్పుడే సరులో అరెస్టుచేయబడిరి. ఢిల్లీలో విచారణ జరుగుచున్నది.

(౧) మజహర్ కమిషనరు, సంఘ కార్యదర్శి యాధికారముపై మౌల్వీ మహమూదు అహమదు సా॥ తాత్కాలిక నియామకము. వీరికివ్వవలసిన రు ౩౦-౫-౧౦ ల కంట్రిబ్యూషను ఇచ్చుటకు తీర్మానింపబడెను.

(౨) షేఖు సిద్దమ్ నాయబు అమీన్ ఉపకారవేతనము:— ఈ విషయము మంజూరు చేయబడెను.

(౩) మెడికల్ ఇన్స్పెక్టరుపై నియామకము:— ఇదివరకీపదవిపైనున్న మౌల్వీ హాసనొద్దీన్ సా॥ ఉపకారవేతనముపై తొలగింపబడుటచే వారిపదవిపై నెవ్వరిని నియమింపవలయునను చర్చ జరిగెను. విమ్మట నిప్పుడీ పదవిపై దరఖాస్తులిచ్చిన ముగ్గురిని పరిశీలించి యోగ్యులుగానున్న వారిలో నొకరినీ పదవిపై నియమించు యధికారము రాజాబహద్దూరు వేంకటరామారెడ్డి కొత్వాలు బల్దాకును కమిషనరుసా॥ సఫాయికివి యొసగిబడునట్లు తీర్మానింపబడెను. వీరియభిప్రాయము లేకముగ లేకున్న కమిటిలో ప్రవేశపెట్టవలయును.

(౪) ప్రభువుగారి జన్మదినోత్సవ ద్రవ్యమునుండి విద్యావేతనముల నొసగుట:— మరల రెండువత్సరములకీ విద్యార్థి వేతనములనుయొసగవలయుననునదీ తీర్మానము. ఇదివరకు విద్యార్థివేతనముల నొసగుచున్నవారి పేరులును, ఇచ్చుచున్న కారణములును తెలుప బడెను.

తదుపరి కొత్వాలుగారు ఈ బాలురలో కొందరు చెడునడత గలవారై యున్నారు. కావున వారినిపరిశీలించి విద్యార్థివేతనముల నొసగవలయునని నుడివిరి దీనినే రామచంద్రనాయకుగారు బలపరిచిరి. అందుచే నొకవిద్యార్థివేతన విచారణ సంఘము స్థాపించుటకునువిద్యార్థివేతనముల నొసగు బాలురను పరిశీలించి, విద్యావిషయమునను, ప్రవర్తన విషయమునను తెలిసికొన వలయుననియు తీర్మానము గావింప బడెను. ఈ విచారణసంఘమునకు కమిషనరు సా॥ను రాజాబహద్దూరు వేంకటరామా రెడ్డి కొత్వాలుబల్దాయు, వామన్ నాయకు గారును సభ్యులుగాగలరు. (సశేషము)

౧౩౪౦ ఫ. శాసనసభా ప్రథమ సమావేశము

అరగంట మాత్రమే జరిగెను

(మా ప్రత్యేక ప్రతినిధి)

౨౫ ఆజరు.—ఈరోజు ఉదయము ౯ గంటలకు [illegible] శాసనసభ [illegible] సమావేశము నవాబు [illegible] బహద్దూరు యాజమాన్యమున జరిగెను. ([illegible] గురు సభ్యులలో (౧౭) గురు [illegible], [illegible]. శాఖల [illegible] నవాబు [illegible] యార్ జంగు బహద్దూరు, రాజబహద్దూరు వేంకటరామా రెడ్డి కొత్వాలు బల్దా, బొంబాయి శాఖ సంయుక్త కార్యదర్శులగు నారాయణ రావుగారు మహమ్మదు హుసేన్ సా॥ బిల్ గ్రామి, నవాబు మిర్జా [illegible] జంగు బహద్దూరు ప్రధాన న్యాయమూర్తులు పండిత కేశవరావు గారు, న్యాయమూర్తి రాయె విశ్వేశ్వర నాథుగారు, నవాబు వహీదు జంగు బహద్దూరు, పి గిరి వేంకటరామారెడ్డిగారు నవాబు జివన్ యార్ జంగు బహద్దూరు నవాబు బహద్దురలీఖాన్ ముఖ్యులు.

ఈనాటి సమావేశమున ఈ దిగువ విషయములపై తీర్మానములను ప్రవేశపెట్టబడెను.

(౧) నవాబు హాషిం యార్జంగు బహద్దూరుచే జనాభా పరిగణన చట్టము.

(౨) నవాబు అక్బర్ యార్జంగు బహద్దూరుచే జాబ్తెఫౌజ్దారి సవరణ చట్టము, శిశుసంరక్షణ (తారాత్) సవరణ చట్టము.

నవాబు హాషింయార్జంగ్ బహద్దూరు రాబోవు జనాభాచట్టమును ప్రవేశపెట్టిరి. పండిత కేశవరావుగారామోదించిరి.

పరిష్కారమునకై నవాబుహాషిం యారుజంగు బహద్దూరుచే ప్రవేశ పెట్టబడిన స్టాంపు సవరణచట్టము, దీవానీ సవరణములపై చర్చ జరిగి రాబోవు సమావేశమునకై నిలిపివేయ బడెను. సభ ౯-౩౫ గంటలకు సమాప్తమయ్యెను.

ఈ సమావేశమునకు ఇటీవల యెన్నుకొనబడిన న్యాయవాద ప్రతినిధులగు పండిత గోపాలరావుగారును, మౌల్వీ అబ్దుల్ అజీజు సా॥ రానులేదు.

మైసూరు ప్రభుత్వ నిర్బంధ వ్యవసాయ విద్య

సమదర్శిని పత్రికయందు వెల్లాల రామకృష్ణ శాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు —

రాయల్ వ్యవసాయ సంఘము వారు వ్యవసాయాభివృద్ధికై గావించిన సిఫార్సులలో ఎంతవరకు ఆచరణీయములో ఆ విషయమును చర్చించుటకుగాను మైసూరు ప్రభుత్వమువారు నియమించిన సబ్ కమిటీవారు గావించిన సూచనలు శ్లాఘనీయముగా నున్నవి. (1) మైసూరు రాష్ట్రవ్యవసాయ పరిస్థితులకు సంబంధించిన విషయములలో పరిశ్రమ చేయుటకుగాను శీఘ్రసర్వే కమిటీలను ఏర్పాటు గావించుట ముఖ్యమనియు (2) వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన విషయములను సినిమాల మూలకముగా ప్రదర్శించి ప్రజా ప్రబోధము గావించవలయుననియు, (3) ప్రాథమికవిద్య నభ్యసించు విద్యార్థులకు తప్ప సెకండరీవిద్యల నభ్యసింప సంకల్పించిన ప్రతివిద్యార్థియు ప్రారంభ దశనుండి తాను నేర్చుకొను విద్యలో వ్యవసాయ విద్యకూడ ఒక ముఖ్య భాగము గా యుండునటుల విద్యా విధానములో మార్పుగావింపవలయుననియు (4) విశ్వవిద్యాలయములలోకూడ వ్యవసాయ విద్యకు ఒక ప్రత్యేకస్థానము నొసగవలయుననియు తీర్మానించియున్నారు. భారతదేశమంతయు వ్యవసాయ వృత్తిచే జీవించునది యగుటచే విద్యలన్నిటిలోను వ్యవసాయ విద్యచాల ముఖ్యమైయున్నది. వృత్తి విద్యలలో యిదియొక ముఖ్యమైన వృత్తి మానవ జీవనోపాధి నొసగువిద్యలలో ప్రధానమైనది. దేశ సౌభాగ్యమును చేకూర్పు విద్యలలో అమూల్యమగు విద్య. ఇట్టి ముఖ్యవిద్యను చాల కాలమునుండియు భారతభూమిలో ఉపేక్షింపబడుచున్నది. పశ్చిమ ఖండములలో అందు ముఖ్యముగ అమెరికా దేశమునందు ఈ వ్యవసాయ విద్యకున్నంత ప్రాముఖ్యత మరే వృత్తి విద్యకును లేదు. వ్యవసాయ విద్యలో అనేక విధములగు శాస్త్రపరిశోధనలను గావించి ప్రకృతి శాస్త్ర విజ్ఞానముతో సంబంధమేర్పరచి పైరు పంటలు విస్తారముగా పండుటకు వలయు నూతన మార్గముల నెన్నియో అన్వేషించి దేశ సౌభాగ్యమును పెంపొందించుచున్నారు. భారతదేశమునందేగాక ఇప్పటికి సుమారు వేయిసంవత్సరముల క్రిందట వ్యవసాయ వృత్తి ఏరీతిగా నుండెనో నదే రీతిగా నేటికికూడ ఏవిధమైన మార్పునొందక కేవలము పురాతనపద్ధతులపై నడిచి నసాగుచున్నది వ్యవసాయ వృత్తిని ముఖ్యముగా కొనసాగించువారు నూటికి తొంబదిమందిపైగా నిరక్షరులు విద్యావంతులు కానందువలన శాస్త్ర పరిశోధనలయందు నమ్మకము లేక వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన ఏవిషయమునందైనను శ్రద్ధ వహించుటలేదు. సాధారణముగా ప్రతి సంవత్సరము భూమిలో పైరు పెట్టుటవలన ఆ భూమి కొంత కాలమునకు నిస్సారమై ఫలయోగ్యము కాజాలదనియు, రెండు మూడు సంవత్సరములకొకసారి కొంతభూమిని పైరు పెట్టక విడచిపెట్టుచు మరల పైరు పెట్టుకొనుచుండిన ప్రతిభూమియు చాలసారవంతమై ఫలప్రదముగా నుండుననియు ఎరువు వేయుటవల్లకూడ ప్రతిభూమికి ప్రతి సంవత్సరము ఒకే విధమగు ఎరువు వేయుటకన్న అనేక విధములగు ఎరువులను మార్చి వేయుటవల్ల భూమిలో నుండు సహజ సత్తువ క్షీణించదనియు, నవీనశాస్త్రపరిశోధనలమూలముగా వ్యవసాయశాఖవారు బోధించుచున్నారు. పైరు పెట్టుటకు వలయు విత్తులను ప్రోగుచేయుటలో కూడ అనేక సూచనలను గావించియున్నారు. ఈ సూచనలను సలహాలను వినువారును ఆచరించువారును ప్రస్తుత కృషీవలులలో ఒక్కరైనను బొత్తిగా కానరారు.

ప్రస్తుతము చెరుకుపైరులో శాస్త్రపరిశోధనలు గావించినవారు నూతనఅభివృద్ధిమార్గముల నన్వేషించి ఆరునెలలలోనే పైరు ఫలమునకువచ్చులాగునను హిందూదేశమున కంతటికిని, విదేశములనుండి చక్కెరను కొనకుండ ఈ దేశములోనే చెరుకుపైరు నభివృద్ధిగావించి చక్కెరను తయారు చేయుటకు ఎక్కువ అవకాశములున్నవనియు దెల్పియున్నారు. ఇటులనే వివిధపైరులలోను ఆయాపైరులకు తగురీతి శాస్త్రపరిశోధనలు జరిగించి వ్యవసాయపద్ధతులలో నూతనమార్గముల నభ్యసింపవలసినయావశ్యకత ఎంతయోగలదు. నవీన విద్యావిధానములో వ్యవసాయమునకు వలయునంతటి ప్రాముఖ్యత లేనందువలనను విద్యావంతులు ఈ వ్యవసాయ వృత్తిలో ప్రవేశించక పోవుటయు యితరులనైనా ప్రవేశించునటుల ప్రోత్సహించక పోవుటవలనను ఈవిద్య చాల హీనదశలోయున్నది. ఈవిద్య నభివృద్ధిచేయవలయునన్న ప్రారంభతరగతులనుండియు, వ్యవసాయవిద్యను ఒకభాగముగా విద్యావిధానములో చేర్చి విద్యార్థులకు బోధచేయుట కేర్పాటు గావించిన అచిరకాలములోనే వ్యవసాయవిద్య భారతభూమిలో మహోన్నతస్థానము వహించగలదు, ప్రస్తుతము అమలులోనుండు విద్యా విధాన ప్రకారము ఏ ఇంటరుమీడియేటు, ఏ బియ్యే పరీక్షలయందు కృతార్థులైననేకాని వ్యవసాయవిద్యను అభ్యసించుటకు వలనుపడదు. అటుల ప్రతి విద్యార్థియు అభ్యసించుటకు వీలులేదు. దానిలోకూడ సెలక్షనయున్నది. వయస్సు నియమము కూడ యున్నది. ఒకవేళ అటుల సెలక్షను గాబడిన విద్యార్థులలో నూటికి యిద్దరు విద్యార్థులకైనను వ్యవసాయవిద్య పూర్తియైనపిదప స్వంతభూములలో పరిశోధనలు గావించుకొనుటకైనను చాలినంతభూమి యుండుటలేదు. ఇట్టిపరిస్థితులలో ప్రస్తుత వ్యవసాయ విద్యావిధానము ఎంత లోప భూయిష్టముగా యున్నదియు ప్రత్యేకముగా వ్రాయనవసరములేదు.

ప్రారంభము నుండియు వ్యవసాయవిద్య ఒక ముఖ్యభాగముగా విద్యావిధానములోచేర్చి విద్యార్థులకు బోధచేయుట ప్రారంభించు పక్షమున ప్రస్తుతము వ్యవసాయవిద్యయందుండు నిరాదరణ తొలగిపోవుటయేగాక బాలురకు ప్రారంభము నుండియు ఈ వృత్తివిద్యపై ప్రత్యేకాభిమాన మేర్పడుటకు అవకాశమున్నది. దీనికితోడు భారతదేశములో వ్యవసాయమే ముఖ్యజీవనోపాధిగను ఈ విద్య సర్వజనాకర్షణీయమై సర్వవిధముల దేశకళ్యాణమునకు తోడ్పడగలదు. కనుక యిందు విషయమై మైసూరు ప్రభుత్వమువారు నియమించిన సబ్ కమిటీవారు గావించిన సూచనలన్నియు చాల అమూల్యములనుట కెంతమాత్రము సందియములేదు. ఈసూచనలను మైసూరుప్రభుత్వము వారు శీఘ్రకాలములో అమలు నందుంచిన మైసూరు రాష్ట్రాభివృద్ధికి తోడుపడిన వారేగాక భారతదేశమునకును, భారతదేశమునందు విశ్వవిద్యాలయములకును యితర విద్యాసంస్థలకును మార్గదర్శకులగుదురు. ఈ నెల 30 తేదిన సమావేశము కానున్న చెన్నపురి విశ్వవిద్యాలయ సెనేటుసభలో శ్రీయుత యం. మాధవరావుగారు ఇంటరుమీడియేటు తరగతిలోనే వ్యవసాయ విద్యను చేపట్టుటకును ప్రోత్సాహ పరచుటకు వలయు ఏర్పాటులను గావింపవలయునని ఒకతీర్మానమును ఉపపాదించునటులను శ్రీ యస్. రాజగోపాలాచారియార్ గారు వ్యవసాయవిద్యలో పోస్టుగ్రాజుయేటు విద్యలను ఏర్పరచవలయుననియు తీర్మానముల నుపపాదించునటుల సెనేటు సమావేశ కార్యక్రమ పత్రిక దెలుపుచున్నది. ఇంటరుమీడియేటు తరగతిలోనే వ్యవసాయ విద్యను ప్రారంభించుటకును ఆవల పోస్టుగ్రాజుయేటు (ఉన్నత విద్య) విద్యనభ్యసించుటకును యేర్పాటులు గావింపవలయునని ప్రయత్నించుట కొంతకుకొంత మేలేకాని విద్యా ప్రారంభదశనుండియు ఈముఖ్యవృత్తివిద్యను ఎల్లరు చేపట్టులాగున పునాదులను వేయ ప్రయత్నించుట చాల సమంజసముగా యుండును. గాన ప్రవేశ పరీక్షకే వ్యవసాయ శాఖలో కొంత భాగము నేర్పరచి నిర్బంధ విషయములక్రిందట చేర్చిన ఇంటరుమీడియేటు పరీక్షనుండియు ఈశాఖలో ప్రత్యేకాభిమానముగలవారు ఉన్నతవిద్యలకును పట్టపరీక్షకును చదువుటకు చాల సులభముగా యుండును. గాన చెన్నరాష్ట్రవిద్యాశాఖవారును చెన్నపురి విశ్వవిద్యాలయము వారును యిందు విషయమై ప్రత్యేక విచారణ సలిపి మైసూరు ప్రభుత్వమువారివలె వ్యవసాయ విద్య నభివృద్ధి చేయుటకై పాటుపడుదురుగాకయని కోరుచున్నాము.

సహకార కేంద్రసంఘము హైదరాబాదు

ఈ నివేదిక ౧౩౩౮ ఫ. మహాకేవరు నెల ౧ వ తేది నుండి ౧౩౩౯ ఫ. అమర్దాదు నెల ౩౧ తేది కాలమునాటిది. నివేదికా కాలమున యావ జ్జీవన సభ్యులు ౧౮ మందియు, సాధారణ సభ్యులు ౮౫గురును, ౫౧౭ సంఘములును, ఉండెను. గత వత్సరము సంఖ్యల బట్టిచూచిన ఇవియెంత మో యుత్సాహ కరముగనున్నవి. నివేది కాకాలమున సంఘములనుండియు, బ్యాంకుల నుండియు, రు ౨౫౫౭లు సభ్యత్వపు రుసుమువసూలయ్యెను. ఇకంను దాదాపు అయిదు వేల రూపాయిలు బాకి యున్న వి. ప్రభుత్వవారు ౧౦ వేలరూపాయిలు విరాళ మొసగిరి. ఇది ఇంకను మూడు సంవత్సరముల వర కొసగబడును. మొదటిసారి జిల్లా మహాసభ వరంగల్లు జిల్లాలో శ్రీమాన్ అరావముదు అయ్యంగారు యాజమాన్యమున జరిగెను. సహకార దివసము జూలై నెల బదులు నవంబరు నెల మొదటి శనివారము నాడు జరుపుటకు భారత కేంద్ర సహకార సంఘమువారు తీర్మానించుటచే ఇచటకూడ అదే ప్రకారమే జరుపుటకు నిశ్చయింపబడినది.

ప్రచారము

రైల్వేవారు కొన్ని ముఖ్య స్టేషనులలో రైల్వే సినిమాకారు ద్వారా ప్రచారము నేర్పాటొనర్చిరి. సంఘముచే ప్రచారార్థమొక ప్రచారకుడు నాలుగు నెలలకొరకు రైల్వే సినిమా కారుపై నియమింప బడెను. ఇతడు దేశభాషయందు ప్రతి స్థలమునను యుపన్యసించెను. సహకార శాఖయొక్క మితవ్యయము, ఋణముల గూర్చియు యక్షిణి దీపపు బొమ్మలు గనుపరుప బడెను. ఈ సంఘమువారు గ్రామము విద్యకొరకు ముగ్గురుపాధ్యాయులు ఒక గౌరవోద్యోగి యక్షిణీ దీపములను నేర్పాటుబడెను. దీనివిచిత్రముల ప్రతిగ్రామమునను జూపుచు ప్రచారము జరుపబడుచున్నది. ఈ సంవత్సరము ప్రచారకులందరును ౧౭౭ గ్రామములలో ప్రచారము చేసిరి.

సహకార బోధనా తరగతులు

ఈ శాఖోద్యోగుల విద్యాభ్యాసమునకుగాను రెండు నెలలకొరకు ౧౩౩౮ ఫ ౧౫ మెహరునుండి ౧౩౩౯ వ ఆజురు ౧౪ తేదివరకు హైదరాబాదునందు విద్యాతరగతి నెలకొల్పబడెను. ఇందు ౨౭గురు ఉద్యోగులును, ౪౨ గురు, అధ్యక్షులును, విద్యనభ్యసించిరి. పరీక్షయందు చేరినవారిలో ౧౨ గురు ఉత్తీర్ణులైరి. ఈ సంవత్సరము విద్యా తరగతియందు గ్రామతరగతుల జీవనముగూర్చి ౧౭ ప్రత్యేక యుపన్యాసముల నేర్పాటు జేయబడెను.

తెలంగాణా ఆడిటరులగు యూసూబుఖాన్ సాహెబు యుద్యోగ కాలమున ౫ కేంద్రములలో విద్యా తరగతులను స్థాపించి ౧౦౨ గురు యుద్యోగులకు విద్య నభ్యసింప జేసిరి. వీరు తిరిగిపోవుటచే ఒక కేంద్రమునందే పరీక్ష గైకొన బడెను. అందు చదుగురు అభ్యర్థులు ఉత్తీర్ణులైరి. నివేదికా కాలమున కర్ణాటకమునందు ౭ కేంద్రములందు విద్యా తరగతులు స్థాపింప బడెను. ఇందు ౯౪ గురు ఉద్యోగులకు బోధింప బడెను. తదుపరి వారి పరీక్ష గైకొనబడి పట్టములొసంగ బడెను. ఈ ప్రాంతమున ౧౭౪ దినములు ప్రచారకులు సంచారము చేసిరి ౫౫ గ్రామములందు యక్షిణి దీపము ద్వారా ప్రచారము చేసిరి. శ్రీమాధవ రావుగారు గౌరవప్రచారకాధికారముపై ౩౮ ఫ. ఆబాన్ ౩౦ తేదిన రాయచూరు డివిజన్ కొరకు నియమింప బడిరి వీరు ౩ కేంద్రములలో విద్యా తరగతులను స్థాపించి ౧౩ గురు విద్యార్థులకు బోధించిరి. వీరు ౧౬౧ దినములు సంచారము గావించిరి. ౩౧ స్థలములలో యక్షిణీ దీపము ద్వారా ప్రచారము చేసిరి.

కర్నాటక ప్రాంతమున ౧౩ వ ఇస్ఫందారునుండి మునహారు అలీసా॥ ౨ కేంద్రములలో విద్యా తరగతుల ప్రారంభ మొనర్చి ౫౩ గురికి విద్యబోధించిరి. ఈ ప్రాంతమునందు వీరు ౭౭ దినములు సంచారముచేసి ౪౫ గ్రామములలో ప్రచారము చేసిరి.

పఠనాలయము

గ్రంథాలయమున ౧౨౪౯ పుస్తకములు గలవు. దాదాపు ముఖ్య పత్రికలన్నియు తెప్పించబడుచున్నవి. ఈ గ్రంథాలయము నిత్యము ౧౦గంటలనుండి రాత్రి ౮ గంటలవరకు తెరచి యుండును. ప్రేక్షకుల సంఖ్య దాదాపు ౧౦౦ వరకుండును.

ప్రచురములు

మెక్లాగన్ రిపోర్టు ఉర్దూలో తర్జుమా చేయబడుచున్నది ఇంతవరకు ౫౦౦ పేజీలు ముద్రింప బడినవి. దీనికి రాయలు వ్యవసాయ కమిషన్ వారి నివేదికకూడ చేర్చబడును.

ఇంతియగాక దిగువ ౧౨ పుస్తకములు ఉరుదూ భాషలో ప్రకటింపబడినవి:—

౧. భారతదేశ వ్యవసాయకుల దారిద్ర్యము
౨. ఈడు ముదిరినవారి విద్య
౩. వృత్తి విద్యలు
౪. పారిశుధ్యము
౫. ఎరువుల యుపయోగము
౬. నీటి పారుదల
౭. గృహ పరిశ్రమలు
౮. పంటల విక్రయము
౯. ఖేలనములు
౧౦ పంచాయతీ పద్ధతి
౧౧. మిత వ్యయము
౧౨. గ్రామాభి వృద్ధిమార్గములు

త్రైమాస పత్రిక

గత సంవత్సరముల వలె నివేదికా కాలమునకూడ త్రైమాసపత్రిక ఉర్దు, తెలుగు, మహారాష్ట్రము, కన్నడములలో ప్రకటింపబడినది.

రాత్రి పాఠశాల

బన్సపల్లిలో ఈడు ముదిరిన వారి కొరకు స్థాపింపబడిన పాఠశాల బాగుగ పని చేయుచున్నది.

ఈ సంఘము అఖిల భారత సహకార సంఘముల సంస్థలో చేర్చుకొనబడినది. ఆ సంఘము కార్యనిర్వాహకసభకై ప్రతినిధులుకూడ యెన్నుకొనబడిరి. నివేదికా కాలమున నాలుగు కార్యనిర్వాహకసభలు జరిగినవి.

ఈ సంఘము గృహమునకై ప్రభుత్వము ౧౫ వేల రూపాయలు దానమొసగెను. భవన నిర్మాణ జరుగుచున్నది.

నివేదికాకాలమున ఆదాయము రు ౨౭,౫౪౭౮ ౧౧-౧౧ లు. ఖర్చు ౨౫౯౮౫-౩-౩-౭ లు. నిల్వ రు ౫ ౫౫౯-౯-౪లు. రాబోవు సంవత్సరము ఆదాయము ౨ ౮౫౫=౮-౪ లు, వ్యయము రు ౩౬,౦౦౦ లు, అని అంచనా వేయబడినది.

త్రిపక్షనావిక ఒడంబడిక

ఇంగ్లండు, అమెరికా, జపాను నావిక బలము తగ్గించబడును.

త్రిపక్షనావిక ఒడంబడికగూర్చి అక్టోబరు ౨౭ వ తే॥ సోమవారమునాడు లండన్ నగరమున లోకార్నోగదియందు సభజరిగెను. మాక్డొనాల్డు గారును, నావికమంత్రులగు హెండర్సన్ గారును కనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండు దక్షిణాఫ్రికా మంత్రులును, భారతదేశ హైకమిషనరులగు సర్ అతుల్ చెటర్జీగారును, ఈ యుత్సవమునకు వచ్చిరి. అమెరికా, జపాను రాయబారులుకూడ వచ్చియుండిరి. ఒడంబడిక బాగుగ బైండుచేసిన నౌకపుస్తకమునందు ప్రదర్శించబడెను.

జపానుమంత్రిగారు టోకియోనుండి ఉపన్యాస మొసగిరి. దానిని లండన్ నగరమునందలి జపానురాయబారిఇంగ్లీషునకు కనువదించెను. ఈనూతన ఒడంబడికవలన మానవజాతికి మేలుకలుగునని అందు సూచింపబడెను. అమెరికా అధ్యక్షులగు హూవర్ గారు వాషింగ్టన్ నుండి యుపన్యసించిరి. ఈమూడుజాతులే ప్రపంచములో నావిక బలము అధికముగ కలిగియున్నవనియు, ఒడంబడికలో సూచించినప్రకారము తగ్గుదల జరిగిన ముందు జరుగుసభలలో ఇంతకన్న హెచ్చుతగ్గింపు జరుగుటకవకాశముండునని తెల్పిరి. ప్రధాన మంత్రులగు మెక్డొనాల్డుగారు ప్రపంచచరిత్రలో మొదటి పర్యాయము మూడుజాతులు నావిక బలమును తగ్గించుటకై పూనుకొనుచున్నవనియు, ఇది ౧౯౩౬ సంవత్సరమువరకమలునందుంచబడుననియు, తెలిపిరి.

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 జి. ఆర్. మూర్తి గౌలిగూడ
2 నా. గౌరీశంకరవర్మ రెసిడెన్సీబజారు
3 కాళిదాసు బి పురోహిత్ ,,
4 టి. యస్. మెహతా ఫత్తరు మసీదు ఎదుట గౌలిగూడ
5 ధర్మాచార్యాచారిగారు భువనగిరి

గోలకొండపత్రిక

తూప్రు బజారు హైద్రాబాదు దక్కన్.

సంవత్సరము చందా

రు. ౭—౦—౦

అర్ధ ,, ౩—౧౨—౦

విడి పత్రిక ౦—౧—౬

Printed and Published by ...krishna Reddi at Golkonda PowerPress, Hyderabad, Dn Editor K. Balakrishna Reddy